52వ సారి రక్తదానం చేసిన రాజశేఖర్‌రెడ్డి

రామాయంపేట, జూన్ 14, ప్రభాతవార్త : ఒక్కరి రక్తదానము వల్ల ఆపదలో ఉన్న ముగ్గురికి ప్రాణ దానం చేయవచ్చని ఇండియన్ రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మెన్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీమతి డాక్టర్ తమిలీసై సౌందరరాజన్ అన్నారు. నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని రాజ్‌భవన్‌లోని సంస్కృతి హాల్‌నందు నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలను ఉద్దేశించి అన్నారు. రాష్ట్రములోని 33 జిల్లాలకు చెం దిన ఉత్తమ రక్తదాతలను ఈనాడు నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయవలసిందిగా కోరగా, రామాయంపేటకు చెందిన రెడ్‌క్రాస్ మెదక్ శాఖ అధ్యక్షులు లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి రక్తదాన శిబిరంలో పాల్గొని 52వ సారి రక్తదానం చేయగా, గవర్నర్ ప్రశంసాపత్రంను ప్రధానం చేసి అభినందించా రు. భవిష్యత్తులోనూ యువతకు మార్గదర్శంగా ఉండి, రక్తదాన శిబిరాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మె న్ అజయ్ మిశ్రా, ప్రధాన కార్యదర్శి కె.మదన్‌మోహన్‌రావు, సురేంద్ర మోహన్, కోటిరెడ్డి, సింగం శ్రీనివాస్‌రావు, రాజగోపాల్, రాజన్నలతో పాటు మెదక్ జిల్లానుండి ఉత్తమ రక్తదాతగా ఎంపికైన బాదె పాపారావులు పాల్గొన్నారు.

ఎంపి ఇంటిపై ఐటి దాడులు రాజకీయ కక్ష సాధింపు చర్య : దేవి రవీందర్

గజ్వేల్, జూన్ 14 (ప్రభాతవార్త): ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇంటిపై ఐటి దాడులు రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీకి దేశంలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బిజెపి ప్రభుత్వం కేంద్ర సంస్థలతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎంపి, ఎమ్మెల్యేల ఇళ్ళపై ఐటి దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇంటిపై ఐటి దాడులు నిర్వహించి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారని, రాష్ట్రంలో బిజెపి దిగజారిపోతుందని, బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఎవరూ నమ్మడంలేదన్నారు. అబద్ధపు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలన్నదే బిజెపి లక్ష్యం అన్నారు. ఎన్ని దాడులు చేసినా బిజెపి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

ఎన్నికల ముందు బదనాం చేయడానికే కొంత మంది కుట్ర : ఎంపి ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, జూన్ 14, ప్రభాతవార్త : దుబ్బాక మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సం సందర్భంగా మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. 1986 నుంచి వ్యాపారం చేసుకుంటు పది మందికి సేవ చేస్తునానన్నారు. అప్పటి నుండే నా జీవితం తెరచిన పుస్తకం లాంటిదన్నారు. ఐటి దాడులకు బయపడే వారిమి కాదు ప్రజల మధ్య ఉంటూ ప్రజల మనుసులను గొలిచినోల్లమన్నారు. నా ఇంటిపై ఐటి దాడులు కొండను తవ్వి ఎలుకను పట్టిన విధంగా ఉందన్నారు. ఐటి దాడుల్లో ఎలాంటి ఆదారాలు ఉండవు ఎందుకంటే ప్రతి రూపాయికి లెక్క పత్రం ఉంటుంది. ఇవ్వన్ని ఎన్నికల ముందు మమ్మలని బదనాం చేయడానికే కొంతమంది కుట్ర పన్నుతున్నరే తప్ప మరేమి లేదని ఆరోపించారు. నాకు ఎవరితో పొత్తులుండవు, వేరే దందాలు లేవన్నారు. ఇంతకు మందు ఎప్పుడు లేని దాడులు ఇప్పుడే ఎందుకు చేస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు. ఇది కేవలం బురద చల్లె ప్రయత్నం అని సమాదనం చెప్పారు.

ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

ఇంటర్ జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఇంటర్ జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

రామాయంపేట, జూన్ 14, ప్రభాతవార్త : మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ చెప్పారు. బుధవారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు స్నేహ జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ కళాశాలలో జరిగిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 23 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం 4227 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 2454 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించినట్లు ఆయన వివరించారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు ఎలాంటి మాస్ కాపీ లేకుండా ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్స్ స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం జరిగిన మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 3839 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. 226 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఆయన చెప్పారు. జిల్లాలోని 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, నాలుగు ప్రభుత్వ సెక్టార్ కళాశాలతో పాటు ఆరు ప్రైవేటు కళాశాలలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించడం జరిగిందని చెప్పారు. ప్రతిరోజు ఉదయం మొదటి సంవత్సరం, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించడం జరుగుతుంనది తెలిపారు. విలేకరుల సమావేశంలో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు అశోక్, కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బండి సంజయ్‌కు 'బిజెపి' సెగ!?

పనితీరుకు నిరసనగా సమావేశానికి సిద్ధమైన కమలం స్థానిక నేతలు

హుస్నాబాద్, జూన్14, ప్రభాతవార్త

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర భారతీయజనతాపార్టీ అధ్యక్షుడైన బండి సంజయ్‌కుమార్ వ్యవహారశైలిని నిరసిస్తూ తమ కమలం పార్టీ శ్రేణులు సిద్ధమై ఒక సమావేశం కూడ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ కిసాన్‌సంఘ్ మాజీ నాయకులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని పార్టీ శ్రేణులు ఒక్కతా టిపైకి వచ్చి బండి సంజయ్‌కుమార్ తీరుపై తీవ్ర నిరసన ను వ్యక్తం చేస్తూ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రదానంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్ నియోజ కవర్గాన్ని పట్టించుకోకపోవడం అలాగే కార్యకర్తల పనితీరుపై కూడా ఒక రాష్ట్ర అధ్యక్షునిగా దృష్టిసారించకపోవడం లాంటి ఎన్నో సమస్యలున్నాయని అంటున్నారు. ఇదిలా ఉండగా బండి సంజయ్ సోమవారం హుస్నాబాద్‌లో పర్యటించాడు కదా అనే ప్రశ్నకు సమాధానంగా జాతీయ రహదారి పనులకు సం బంధించిన కమిషన్లు దండుకోవడానికి వచ్చారని కేవలం ఇందు కోసమేనని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి ఏం అభివృద్ధి పనులకు నిధులను వెచ్చించారో చెప్పాలని ప్రశ్నించారు. అలాగే పార్టీలో గత కొన్నేళ్ళుగా బిజెపి పార్టీ అభివృద్ధికి కృషిచేస్తున్న కార్యకర్తలను పట్టించుకోకుండా ఇటీవల పార్టీలోకి వచ్చిన వారికి పెద్ద పీటను వేస్తున్న తీరుపై కూడా మండిపడ్డారు. పార్టీలో కొనసాగుతూ పని చేస్తున్న తమను ఏమాత్రం పట్టించుకోని బండి సంజ య్ తీరుపై సమావేశం నిర్వహించి ప్రజల్లోకి తీసుకువెళ్ళి ఇక తేల్చుకుంటామని వారు ప్రకటించారు.

ఘనంగా పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

వర్గల్, జూన్ 14 (ప్రభాతవార్త): వర్గల్ మండల పరిధిలోని మజీద్‌పల్లి గ్రామంలో పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అభిషేకాలు, హోమం తదితర కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లతారమేష్ గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

కేసీఆర్ న్యూటిషన్ కిట్ల పంపిణీ ప్రారంభం : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, జూన్14 ప్రభాతవార్త: వైద్య సిబ్బంది సేవలు అనన్య సామాన్యం, వెలకట్టలేనివని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక మాయా గార్డన్స్‌లో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను ప్రారంభిస్తూ 20 మంది గర్భిణిలకు అందజేశారు. ఏఎన్‌ఎంలు క్షేత్రస్థాయిలో రోగులు బీపీని పరీక్షించుటకు డిజిటల్ బీపీ మిషన్లను అందజేశారు. ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ సాధించిన ప్రగతిపై కరపత్రాలను ఆవిష్కరించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చందునాయక్ ప్రగతి నివేదిక చదివి వినిపించారు. అంతకు ముందు ఎమ్మెల్యే మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలలలో అనీమియా తగ్గించుటకు, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చుటకు విటమన్లతో కూడి పౌష్టికాహార కేసీఆర్ న్యూటిషన్ కిట్లను అందజేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి వైద్య విధానంలో మార్పులు తెచ్చి ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ అవసరమైన సిబ్బందిని నియమించి బలోపేతం చేస్తూ ఆరోగ్య తెలంగాణ దశగా తీసుకెళ్లడానికి అనేక కార్యక్రమాలు అమలుపరుస్తుందని అన్నారు. ప్రతి ఆరోగ్య ఉప కేంద్రానికి నూతన భవనాలు నిర్మిస్తుందన్నారు. నీతి అయోగ్ విడుదల చేసిన హెల్త్ ఇండెక్స్‌లో తెలంగాణ రాష్ట్రం ఓవరాల్ ర్యాంకింగ్‌లో 3వ స్థానంలో, వ్యాక్సినేషన్, ప్రసవాల పురోగతిలో టాప్‌లో ఉందని అన్నారు. మన జిల్లాలో త్వరలో మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేసుకోవడంతో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించుకోనున్నామ న్నారు. రాత్రింబవళ్లు వైద్య సిబ్బంది ఎంతో కష్టపడుతున్నారని, కరోనా కాలంలో వారి సేవలు మరువరానివని అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఒకే రోజు 25 ప్రసవాలు నిర్వహించి రికార్డు నెలకొల్పారన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వైద్య సిబ్బంది కృషి వల్ల నేడు 81 శాతం ప్రసవాలు ప్రభుత్వాసుపత్రుల్లో జరుగుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి హరీష్‌రావులు అహర్నిశలు శ్రమిస్తూ వైద్యరంగాన్ని బలోపేతం చేయడం వల్ల నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మాడల్‌గా నిలిచిందన్నారు. నీతి అయోగ్ మన కార్యక్రమాలను ప్రశంసిస్తుందన్నారు. జిల్లాలో ఆసుపత్రులను బలోపేతం చేస్తూ మాతా శిశు సంరక్షణ కేంద్రం ద్వారా అత్యధిక సంఖ్యలో సాధారణ ప్రసవాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో డయాలసిస్ కేంద్రం, ఐసీయూ యూనిట్ ప్రారంభించుకోవడంతో పాటు క్రిటికల్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోబోతున్నామని అన్నారు. వైద్య సిబ్బంది ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడా బాగా పనిచేస్తూ జిల్లాను అన్ని పారామీటర్లలో అగ్రభాగాన నిలపాలని కోరారు. అనంతరం అతిథులు బ్రిడ్జి కోర్సు పూర్తి చేసిన నలుగురు ఆయుష్ డాక్టర్లకు సర్టిఫికెట్‌లు ప్రధానం చేయడంతో పాటు, వైద్య రంగంలో ఉత్తమ సేవలందించిన వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశా కారకర్తలు తదితరులకు జ్ఞాపిక ప్రశంసాపత్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, డీఎంహెచ్‌వో చందునాయక్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డా. శివదయాల్, చంద్రశేఖర్, నవీన్, పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన వైద్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా

నేడు సిద్దిపేటలో మంత్రుల పర్యటన

రూ.63 కోట్లతో నిర్మించిన ఐటీ టవర్ ప్రారంభోత్సవం : కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్‌ల

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈనెల 15న ఐటీ, పురపాలకశాఖ మంత్రి కెటిఆర్, ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. గురువారం ఐటీ హబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. సిద్దిపేట శివారులోని రాజీవ్‌రహదారి పక్కన స్టాప్‌వేర్ కంపెనీల కోసం ప్రభుత్వమే ప్రత్యేకంగా భవన నిర్మాణం చేపట్టింది. రూ.63 కోట్లతో నిర్మించిన ఐటీ హబ్‌ను మంత్రులు ప్రారంభించనున్నారని తెలిపారు. రెండు యేండ్ల పాటు నిర్వాహణ, అద్దె, విద్యుత్ బిల్లు, ఇంటర్నేట్ బిల్లులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఐటీ టవర్‌లో టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ఇక్కడ నిరుద్యోగ యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నిరంతరం శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. అనంతరం సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు రూ.6 కోట్లతో నిర్మించిన స్లాటర్ హౌస్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని కోటిలింగాల దేవాలయం సమీపంలో రూ.20 కోట్లతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. రూ.3 కోట్లతో కప్పలకుంట చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. రాష్ట్రంలోనే ఎంతో గుర్తింపు పొందిన స్వచ్ఛబడిని సందర్శిస్తారని తెలిపారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బంధీ ఏర్పాట్లు చేయాని అధికారులను అదేశించినట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో సీపీ శ్వేత, సుడా చైర్మన్ మారెడ్డి రవీం దర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు రాజనర్సు, మచ్చ వేణు గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గర్భిణులకు న్యూట్రీషన్ కిట్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృశ్యం

వైద్య రంగంలో దేశానికి దిక్సూచి తెలంగాణ

గర్భిణులకు న్యూట్రీషన్ కిట్ల పంపిణీ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, జూన్ 14, ప్రభాతవార్త: వైద్య రంగంలో రోగులకు సేవలు అందించడంలో, వైద్య రంగంలో చేపడుతున్న సంస్కరణలతు తెలంగాణ భారత దేశానికే ఆదర్శంగా ఉందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వైద్యఆరోగ్య దినోత్సన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో నేను రాను బిడ్డో సర్కారు దవఖానకు అనే వారిని, నేడు కార్పోరేటు వద్దు ప్రభుత్వ ఆసుపత్రే ముద్దు అంటూ రోగులు ప్రభుత్వ ఆసుపత్రలకు చేరుకుని చికిత్సలు అందుకుంటున్నారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకున్నా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల చెంతకే బస్తీ దవఖానాలు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డయాగ్నోస్టిక్ హాబుల్ ఏర్పాటు చేసి భారీ ఖర్చులతో కూడుకున్న రోగాలకు సైతం ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 2వేల 8వందల రూపాయల వ్యయంతో ప్రతి గర్భిణీ స్త్రీకి రెండు పర్యాయాలు న్యూట్రీషన్ కిట్‌లను పంపిణి చేస్తున్నది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించిన చిన్నారులకు ప్రభుత్వం నగదు అందిస్తూ తల్లిని, బడ్డను ఇంటి కాడికి ప్రభుత్వ వాహనంలో చేరవేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా 250 మంది గర్భిణీ మహిళలకు ఎమ్మెల్యే న్యూట్రిషన్ కిట్‌లను పంపిణి చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపిపి అధ్యక్షులు, జడ్పీటిసి సభ్యులు, నాయకులు, అధికారులు ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, సుప్రజా వెంకట్‌రెడ్డి, కుమార్ గౌడ్, సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, డిఆర్‌డిఓ పిడి శ్రీనివాస్‌రావు, కంటి వెలుగు జిల్లా ఇంచార్జి డాక్టర్ మనోహర్‌రెడ్డి, పటాన్‌చెరు ఏరియ ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిద్దిపేటనే మంత్రి హరీష్‌రావు లక్ష్యం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ఆరోగ్య సిద్దిపేటనే మంత్రి హరీష్‌రావు లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ కిట్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అమె మాట్లాడుతూ అరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నిరంతర శ్రమతోనే తెలంగాణ రాష్ట్ర వైద్య అరోగ్యశాఖ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. సిద్దిపేటకు మూడు మెడికల్ కళాశాలలు రావడం జరిగిందన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో టిబి పేషేంట్లకు టిహెచ్‌ఆర్ న్యూట్రిషన్ కిట్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సిద్దిపేట మహిళల అరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రుతు ప్రేమ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు, కంటి వెలుగు కార్యక్రమం, న్యూ ట్రిషన్ కిట్‌లు, కెసిఆర్ కిట్లు, మాతా శిశు సంరక్షణ సేవలు, ఎంసిహెచ్‌లో ఎన్నో వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీపీ శ్వేత, మున్సిపల్ చైర్మన్ మంజుల, డిఎంఅండ్‌హెచ్‌ఓ కాశీనాథ్, మెడికల్ కాలేజీ డైరెక్టర్, ప్రిన్సిపల్ విమలథామస్, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం తదితరులు మాట్లాడారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ అసుపత్రిలో రక్తదానం చేసిన వారికి రక్తదాన దోనర్‌లను సన్మాంచి సర్టిఫికెట్లు అందజేశారు. స్టాఫ్ నర్సులకు ఎన్‌సిడి స్క్రీనింగ్ కిట్‌లను, గర్భిణీ స్త్రీలకు సూచనలు అందించే గ్రీటింగ్ కార్డ్సు, కంటి వెలుగు కంటి అద్దాలు, న్యూట్రిషన్ కిట్లు, అశ కార్యకర్తలకు చీరలు, ఎఎన్‌ఎంలకు బట్టలు పంపిణీ చేశారు. ఉత్తమ డాక్టర్లు, అశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు, స్టాఫ్స్ నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్‌లను సన్మానించారు. అంతకు ముందు వైద్య అరోగ్య రంగంలో సాధించిన సంపూర్ణ ప్రగతిని తెలియజేస్తూ కరపత్రాన్ని అవిష్కరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషోర్‌కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మిల్లి మేరీ, వైద్యాధికారులు, కౌన్సిలర్లు కాటం శోభరాఘు రామ్, సాయికుమార్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కిట్లను పంపిణీ చేస్తున్న రోజాశర్మ

వైద్య ఆరోగ్య రంగంలో తెలంగాణ నెంబర్ వన్

దుబ్బాక, జూన్ 14, ప్రభాతవార్త : వైద్య ఆరోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా సిఎం కేసిఆర్ తీర్చిదిద్దారని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుబ్బాక పట్టణంలో బాలజీ ఫంక్షన్ హాల్‌లో వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కష్టాలు తొలగించేందుకే పద్నాలుగు సంవత్సారాలు కొట్లాడి తెలంగాణ సాధించుకున్నామన్నారు. ఇంటింటికీ వైద్య సిబ్బంది తిరుగుతూ వైద్య సేవలు, ఉచితంగా మందులు అందంచే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రజల ఆశీస్సులతో బిఆర్‌ఎస్ రెండు సార్లు అధికారంలోకి విచ్చంది. ముచ్చటగా మూడో సారి కూడా బిఆర్‌ఎస్‌ని ప్రజలు నిండు మనస్సుతో దీవించాలన్నారు. కరోనా సమయంలో వైద్యులు చేసిన సేవాలు మరువలేమన్నారు. వైద్యులకు తెలంగాణ సర్కార్ అండగా ఉంటుందన్నారు. ప్రజల క్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం నూతన వైద్య కళాశాలు, బస్తీదావఖాణ, వంద పడకల ఆసుపత్రిని నిర్మించి నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు.

న్యూట్రిషన్ కిట్లను అందిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

విద్యార్థినులకు బైస్కిల్ అందజేత

గత కొద్ది రోజుల క్రితం దుబ్బాక మండలంలోని అచ్చుమాయిపల్లి గ్రామం పరుశురాంనగర్‌లో పలు అభివృద్ధి పనుల్లో ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొనగా గ్రామానికి చెందిన కొంత మంది విద్యార్థినిలు ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి వద్దకు వచ్చి మా గ్రామం నుండి పాఠశాలకు వెల్లడం చాల ఇబ్బంది అవుతుందని మాకు సైకిళ్ళు అందించాలని వినతి పత్రం అందించారు. వెంటనే స్పందించి ఎంపి విద్యార్థులకు సైకిళ్ళను అందించి మంచిగా చదుకుకుని తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, పిఏ ఎన్‌సిడి అధికారి వినోద్ బాబ్‌జీ, పిఏటిబి అధికారి అజోమోద్దిన్, వంద పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్, తిమ్మాపూర్ వైద్యాధికారిని డాక్టర్ భార్గవి, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు బానాల శ్రీనివాస

వైద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి: దానం నాగేందర్

ఖైరతాబాద్, జూన్ 14 ప్రభాతవార్త: దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ వైద్య, ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో ఆరోగ్య భద్రతపై మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడారు. ప్రధానంగా నివాసం ఉంటున్న ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సేవా సంఘాల వారు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు దానంకు ఘన స్వాగతం పలికారు.

రక్త దానం చేసి ప్రాణాలు కాపాడుతున్న రక్త దాతలకు ఘన సత్కారం

బేగంపేట జూన్ 14,ప్రభాతవార్త : ఆపద సమయాలలో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్న రక్తదాతలను సికింద్రాబాద్ లోని ఓ ప్రయివేటు ఆస్పత్రి ఘనంగా సత్కరించింది. బుధవారం అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.రక్తదానం చేస్తున్న వారి మనసు చాలా గొప్పదని,ఎలాంటి బంధాలు చూడకుండా ఆపద సమయాల్లో విలువైన రక్తాన్ని దానం చేసి ఎంతో మంది ప్రాణాలు నిలబెడుతున్నారని రక్తదాతలను పలువురు కొనియాడారు. ఇప్పుడు జరుగుతున్న రక్తదానం మరింత మంది యువత ఆదర్శంగా ముందుకు వచ్చేలా చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేసారు.రక్తదానం చేయడం వల్ల ఇంకొకరికి జీవితాన్ని ఇస్తున్నామని,అది ఎంతో గర్వంగా ఉంటుందన్నారు.18నుంచి 60వయస్సు ఉంది.45కిలోల పైన బరువు ఉన్న ఒక మంచి ఆరోగ్యకరమైన వ్యక్తి 450మి.లీ వరకు రక్తదానం చేయవచ్చని, పురుషులు 3నెలల కొకసారి రక్తదానం చేయవచ్చు. మహిళలు 4 నెలలకు ఒక సారి రక్తదానం చేయవచ్చన్నారు.

బిజెపిని మరింత బలోపేతం చేస్తాం : ఆదం విజయ్

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదం విజయ్ కుమార్,రవిప్రసాద్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి

అడ్డగుట్ట,జూన్ 14 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఆదం విజయ్‌కుమార్,రవిప్రకాశ్ గౌడ్‌లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, ఆదం విజయకుమార్, రవిప్రసాద్‌గౌడ్ మర్యాదపూర్వకంగా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అదం విజయ్ మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా రాష్ట్రంలో,గ్రేటర్‌లో బిజెపిని పటిష్టం చేసేందుకు ఛాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దత్తూ, ఆకుల సంపత్,శ్యామ్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బిజెపి మరింత బలపడుతుంది : పరశరామ్

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరశరామ్, భానుక మల్లికార్జున్‌లను సన్మానిస్తున్న కంటోన్మెంట్ బిజెపి నేతలు

కంటోన్మెంట్, జూన్ 14 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఏ.పరశరామ్, భానుక మల్లికార్జున్‌లకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ కమిటీలో అవకాశం కల్పించినందుకు కంటోన్మెంట్ బిజెపి నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వారికి శాలు వకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పరశరామ్,భానుక మల్లికార్జున్‌లు మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో బిజెపి పార్టీని పటిష్టం చేసేందుకు ఛాయశక్తుల కృషి చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్‌లో కాషాయం జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి : కొంతం దీపిక

కంటోన్మెంట్,జూన్ 14 ప్రభాతవార్త: కష్టాల్లో, ఆపదలో ఉన్న వారిని ఆధుకోవడం మంచిదని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. వెస్ట్ మారేడ్‌పల్లి ఎల్.శంకర్ నగర్‌లో నివాసం ఉంటున్న శివా అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ బుధవారం ఆ కుటుంబాన్ని కార్పొరేటర్ పరామర్శించి నిత్యవసర సరుకులు అందజేశారు.

శాంతి మత సామరస్యం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

చార్మినార్ ఇన్‌స్పెక్టర్ కోటయ్యను సన్మానిస్తున్న టిపిసిసి కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

చార్మినార్, జూన్ 14 ప్రభాతవార్త : శాంతి మత సామరస్యం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.కోటయ్య అన్నారు.చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.కోటయ్యను బుధవారం ఘాన్సీబజార్‌కు చెందిన టిపిసిసి కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డితో పాటు పలువురు కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కోటయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ శాంతి,మత సామరస్యం కోసం పాటు పడాలని కోరారు.టిపిసిసి కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి,సయ్యద్ అబ్దుల్ వాజిద్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బలాల నుంచి ఉత్తమసేవా అవార్డును అందుకుంటున్న మలక్‌పేట ఏరియా ఆసుపత్రి ఫార్మాసిస్టు వీరేష్‌బాబు

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

రాంగోపాల్‌పేట డివిజన్ కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

పాన్‌బజార్ వార్డు ఆఫీసు వద్ద జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

బేగంపేట జూన్ 14,ప్రభాతవార్త : డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. బుధవారం డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా సుచిత్రా శ్రీకాంత్ మాట్లాడు తూ పాన్‌బజార్ వార్డు ఆఫీసు వద్ద జరుగుతున్న రోడ్డు పనులను వేగంగా పూర్తి ఆయ్యేలా చూడాలన్నారు. డ్రైనేజీ,వాటర్ పైప్‌లైన్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వాటర్ వర్క్స్ మేనేజర్ సురేష్ కు సూచించారు.రోచా బజార్ వెనుకాల ఉన్న ప్రభుత్వ పాఠశాలను వార్డు ఆఫీసుగా మారుస్తున్న పనులను ఆమె మున్సిపల్ అధికారులు ఈ ఈ సుదర్శన్, డీ ఈ సంతోషలతో కల్సి పరిశీలించి నిర్మా ణంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు.పాన్ బజార్ బస్తీలో చెత్తను తొలగించడం లేదని కార్పొరేటర్ దృష్టికి తీసుకు రావడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించిన కార్పొరేటర్ అక్కడి నుంచి అధికారులతో మాట్లాడి వెంటనే చెత్తను తొలగించాలని ఆదేశించారు. నల్లగుట్ట,పార్సి కాంపౌండ్ మెక్కల్లాం గ్రౌండ్ ముందు డ్రైనేజీ ,వర్షపు నీరు రోడ్డుపై నిలుస్తుందని స్థానిక మహిళ తన దృష్టికి తీసుకు వచ్చిందని,వెంటనే అక్కడ నీరు నిల్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంట బీజేపీ సీనియర్ నాయకులు చీరె సత్యనారాయణ (శ్రీకాంత్) మనోజ్,సాయి,నిర్మల, అనురాధ,జయ,స్వప్న,విజయ,కోమల్,అనంద్ వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లు, నాలా క్లీనింగ్ సిబ్బందిని సత్కరించిన టీఎన్ శ్రీనివాస్

బేగంపేట జూన్ 14,ప్రభాతవార్త : పారిశుధ్య కార్మికులు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ సమాజానికి సేవలు అందిస్తుంటారని, బోయిన్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ అన్నారు.తెలంగాణా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం కంటోన్మెంట్ వార్డు 2 లో టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు (స్వీపర్లు),నాలా క్లీనింగ్ సిబ్బందిని టీ ఎన్ శ్రీనివాస్ దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది తమ కుటుంబాలను విడిచి పెట్టి ప్రతిరోజు తెల్లవారే సరికల్లా రోడ్లపై చెత్తను తొలగిస్తుంటారని,అలాగే నాలా క్లీనింగ్ సిబ్బంది ఎన్నో ఇబ్బందులు పడుతూ నాలాలోకి దిగి మురుగు,మట్టిని తొలగిస్తూ ప్రజలు ఎలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతారని,వారి సేవలు ఎనలేనివని ఆయన కొనియాడారు. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శ్యాంరెడ్డి,వాహబ్,నర్సింహ,దఫేదార్ సూరి,మహేష్ పాల్గొన్నారు.

ఫీవర్ ఆసుపత్రిలో ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం

డాక్టర్ శంకర్‌ను సత్కరిస్తున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నల్లకుంట లోని ఫీవర్ హాస్పటల్‌లో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిగా అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి పాల్గొని హాస్పటల్ సూపరిటెండెంట్ డాక్టర్ శంకర్, ఆర్ఎం, హెడ్ నర్సు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. హాస్పటల్‌కు వీల్‌ఛైర్స్‌ను బహుకరించారు. వారు రోగులకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సినీయర్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులి జగన్, శిశు సంక్షేమ శాఖ మాజీ ఆర్ఓ సుశీలారెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితరెడ్డి, యువ నాయకులు నాగేష్‌గౌడ్, మురళీకృష్ణ, ఉద్యమ నాయకులు జీవన్‌గౌడ్, బోయి వెంకటరమణ, కోట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ అవగాహన సదస్సులో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

గన్‌ఫౌండ్రి,జూన్ 14ప్రభాతవార్త: తెలంగాణ నాన్ గజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ ఆధ్వర్యంలో బుధవారం టిఎన్‌జిఒ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేకంగా మహిళా ఉద్యోగుల కోసం క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సులో పెద్ద ఎత్తున్న మహిళా ఉద్యోగులు పాల్గొని విజయ వంతం చేశారు.ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత మహిళా ఉద్యోగులకు రక రకాల క్యాన్సర్ల గురించి వివరించారు.వాటిని ఎలా గుర్తించాలని, తెలిపారు.వందలాది మంది మహిళా ఉద్యోగులకు స్క్రీనింగ్ టెస్టులు,చేసి వారికి తగు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నులశాఖ కమీషనర్ నీతూప్రసాద్, క్యాన్సర్ ఆసుపత్రి డాక్టర్ ట్వింకిల్ జాన్,డి.ఐ.జి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్సు అధికారిణి, సుబాషిణి, వసుందర, జాయింట్ డెరెక్టర్ వల్లి సుబ్బులక్ష్మి,డిస్ట్రిక్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ అండ్‌స్టాంపు సీమా ముజీబ్,జానకి,సుజాతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు సంఘం తరుపున పలు కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కె.శ్రీనివాస్,వరద రాజు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్, డిగ్రీ, పిజీ కోర్సుల్లో అడ్మిషన్లు

ఉచిత విద్యా కోసం అడ్మిషన్లు అందచేస్తున్న చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్, జూన్ 14 ప్రభాతవార్త: నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్, డిగ్రీ,పిజి కోర్సుల్లో అడ్మిషన్లు గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందచేశారు.విద్యా శాఖ ఫలితాల తరువాత మొదటి, రెండవ,మూడ ధఫా కూడా ఉచితంగా విద్యను అందించేం దుకుగాను ఇంటర్, డిగ్రీ,పిజి విద్యార్థినీ,విద్యార్థులకు ధరఖాస్తులను అందచేయడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు,గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.చుడీబజార్, జుమ్మెరాత్‌బజార్, టక్కర్‌వాడి, లాల్‌భవన్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఉచితంగా ఎలాంటి ఫీజు లేకుండా విద్యను అందించడం జరుగుతుందన్నారు.

తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం చేయాలి

తెలంగాణ న్యాయవాదుల సురక్ష సమితి నాయకులు డిమాండ్

ధర్నాచౌక్, జూన్ 14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోయాయని, తక్షణమే న్యాయవాదుల రక్షణకై ప్రత్యేక చట్టం చేయాలని తెలంగాణ న్యాయవాదుల సురక్ష సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టీఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ 1961లో బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేసిన చట్టంలో న్యాయవాదుల రక్షణ లేదని గుర్తు చేశారు. అస్పృశ్యత మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం చేయటం వల్లనే దళితులపై దాడులు తగ్గాయని, అదే విధంగా న్యాయం కోసం ఒక వర్గం పక్షాన వాదించే న్యాయవాదులు మరో వర్గంకు శత్రువులయి, వారి వల్ల దాడులకు గురవుతూ ఉన్నారు కాబట్టి న్యాయవాదుల రక్షణకు కూడా అటువంటి పటిష్టమైన చట్టం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. న్యాయవాదులు దేశంలో ఎక్కడైనా ప్రాక్టీస్ చేసుకునే అవకాశం ఉంది కాబట్టి, ఆల్ ఇండియా ప్రొఫేషనల్ ప్రొటెక్షన్ యాక్ట్ అనేది ఒకటి తయారు చేసి, నాన్‌బెయిలబుల్ చట్టం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది శ్రీనివాసయాదవ్, టీఎన్ఎస్ఎస్ నాయకులు ఎం.అశోక్‌కుమార్, ఏ.సత్యనారాయణ, ఎం.డి.హైమద్‌పాషా, రాకేష్‌కులకర్ని, దేవేందర్, పి.చంద్రశేఖర్, రాజేష్‌కులకర్ని మరియు వివిధ కోర్టులనుండి వచ్చిన న్యాయవాదులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

కొంపల్లి, జూన్14 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి నుంచి కొంపల్లి సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. అయితే ఈ విస్తరణలో భాగంగా సెయింట్ మేరీ కళాశాల వద్ద గత కొన్ని రోజుల క్రితం డ్రైనేజీ పనుల కోసం తవ్వకాలు చేసి రెండు వైపులా ఒకే రోడ్డులో వెళ్ళే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇబ్బందులు పడవలసి వస్తుందని స్థానికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రాకపోకల సమయంలో ఏర్పడే వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యంతో సమీపంలోని స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిరోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

నారాయణ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ అధ్యక్షుడు వెంకటేష్

నిజాంపేట్, జూన్14 ప్రభాతవార్త: విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్ మంగళవారం డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలల ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయని, కార్పొరేట్ కళాశాలలు ఒకరిని మించి మరొకరు ఎదగడానికి విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డాడు. బాచుపల్లి నారాయణ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న రాగుల వంశిత వారం రోజులు కాకముందే ఒత్తిడికిలోనై మరణించిందని, ఆమె కుటుంబానికి కళాశాల యాజమాన్యం 20లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశాడు. అంతేకాకుండా విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యం చట్టపరమైన చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేసి వారిపై ఒత్తిడిని పెంచుతున్న కళాశాలలను గుర్తించి వాటి గుర్తింపు ను రద్దు చేయాలన్నాడు.

భక్తుల కోరికలను తీరుస్తున్న అమ్మవారికి

దివ్యమైన దేవాలయంను నిర్మిస్తున్నాం

హైదర్షాకోట్‌లో నూతనంగా నిర్మిస్తున్న గాలిపోచమ్మ ఆలయ పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

నార్సింగి, జూన్ 14 ప్రభాతవార్త : హైదర్షాకోట గ్రామ ప్రజలంతా భక్తితో కొలిచే గాలి పోచమ్మ ఆలయ పునర్ నిర్మాణ పనులను బుధవారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కొలిచిన వారికి కొంగు బంగారంగా ఉంటూ, భక్తుల కోరికలను తీరుస్తున్న అమ్మవారికి దివ్యమైన దేవాలయంను నిర్మిస్తున్నామని వివరించారు. పుర ప్రముఖులు, దాతల సహకారంతో ఈ ఆలయం నిర్మాణ పనులను చేపడుతున్నామని తెలిపారు. హైదర్షాకోట్ గ్రామంలోని ప్రజలు, వ్యాపారులు, పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు తమకు తోచినంత ఆర్థిక సహాయం చేసి తరతరాల వరకు నిలిచిపోయే భవ్యమందిర నిర్మాణంలో భాగస్వాములు కావాలని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. రూ.10.వేలు మొదలుకొని రూ.లక్ష వరకు అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం దాతలు విరాళాలు అందించారని, వారందరి కుటుంబ సభ్యులపై అమ్మవారి చల్లని చూపుండాలని వేడుకుంటున్నామన్నారు. మంగళ,బుధ వారాలలో మాజీ సర్పంచ్ ఈదమ్మగారి నర్సిహ్మారెడ్డి రూ.లక్ష, కడారి పెంటారెడ్డి రూ.51,116 ఇవ్వడం జరిగిందని తెలిపారు. దాతలిచ్చిన విరాళాలను ఎప్పటికప్పుడు పుర ప్రముఖుల సమక్షంలోనే ప్రకటిస్తూ, సామాగ్రిని తీసుకురావడం జరుగుతుందని, పూర్తి పారదర్శకతతో విరాళాల ప్రకటనలు వివరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు లక్ష్మారెడ్డి, కుమార్ యాదవ్, రాంరెడ్డి, ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కావలి గణేష్ దాత్రుత్వం

వధువుకు పుస్తెమట్టెలు అందజేస్తున్న మాజీ సర్పంచ్ కావలి గణేష్

దుండిగల్, జూన్ 14 ప్రభాతవార్త : మండలం సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ తన మంచి మనసును చాటుకొని నలుగురి ఆదర్శంగా నిలుస్తున్నారు. దుండిగల్ మున్సిపాలిటీ ఐదవ వార్డుకు చెందిన నిరుడు రాజమణి, శంకరయ్య దంపతుల కుమార్తెకు వివాహం నిశ్చయమైంది. శంకరయ్యది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ గణేష్ తనవంతు సాయంగా పుస్తెమట్టెలు చేయించి బుధవారం వారి ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈసందర్భంగా శంకరయ్య కుటుంబసభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, కుమ్మరి సదానంద్, దారసింగ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మాతా మహంకాళి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో మాతా మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూన్ 14 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో బుధవారం మాతా మహంకాళీ విగ్రహ ప్రతిష్టాపనోత్సవం వైభవంగా కొనసాగింది. వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాలు, భక్త జనుల జయ జయ ధ్వనుల మధ్య జరిగిన వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయన్నారు. ప్రతీ ఒక్కరూ దైవ దర్శనంను దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని, మనలో పాజిటివ్ ఎనర్జీని పెంచుతాయన్నారు. పెద్దలంతా దేవాలయాలకు వెళ్లాలని, తమ బిడ్డలను ఆలయాలకు తీసుకెళ్లి మన సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలని సూచించారు. ఉత్సవాలు, పండగలు మన సంస్కృతిని భావి తరాలకు అందిచేందుకు ఉపకరిస్తాయని తెలిపారు. నమ్మి కొలిచిన వారికి కొంగు బంగారంగా మారిన మాతా మహంకాళికి ఏటేటా భక్తజనం పెరుగుతుండడం శుభ పరిణామమన్నారు. ముఖ్యంగా యువతరం ఆధ్యాత్మికత వైపుకు మరలుతుండడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్షాకోట్ సహకార సంఘం అధ్యక్షులు రాందాస్ ముదిరాజ్, బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, పుర ప్రముఖులు, భక్తజనులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముందుంటుంది

ఓల్డ్ సుల్తాన్‌నగర్‌లో శివరేజ్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, జూన్ 14, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎపుడు ముందుంటుందని హైదారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. బుదవారం ఎర్రగడ్డ ఓల్డ్ సుల్తాన్‌నగర్‌లో రూ.28.50లక్షల వ్యయంతో శివరేజ్ పైప్‌లైన్ పనులకు, చత్రపతి శివాజి నగర్‌లో రూ.16.75లక్షల వ్యయంతో శివరేజ్ పైప్‌లైన్ పనులకు, ఆనంద్‌నగర్‌లో రూ.8.60లక్షల వ్యయంతో శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు నిదులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి బస్తీల కాలనీలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహ్మద్ షరీఫ్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి, గంటా మల్లేష్, బాలకృష్ణ, సంతోష్ గౌడ్, చందు, నవీన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని బోరబండ సైట్ 3లోని జయశంకర్

పోలీసుల అదుపులో కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు

సిద్దిపేట రూరల్, జూన్ 14, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలో ఈనెల 15న ఐటీ, పురపాలకశాఖ మంత్రి కెటిఆర్, రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు), టిపిసిసి ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ, మజార్‌మాలిక్, గోపి, గయాజుద్దీన్, అరవింద్, ఫయాజ్‌లను వన్‌టౌన్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో వాస్తవాలను దాచలేరన్నారు. పోలీసులు వ్యవహిస్తున్న తీరుపై మానవహక్కుల కమిషన్‌ను, పోలీసు ఉన్నతాధికారులను కలుస్తామన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. పోలీసులు అధికారపార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లా కాలం ఉండదన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యం : ఎంపిపి లింగాల నిర్మల

మాట్లాడుతున్న ఎంపిపి నిర్మల

బెజ్జంకి, జూన్ 14, ప్రభాతవార్త : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపిపి లింగాల నిర్మల అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి లింగాల నిర్మల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పలు శాఖల అధికారులు అభివృద్ధి నివేదికలను సమర్పించారు. ఈ సందర్భంగా అయా గ్రామాల సర్పంచ్‌లు విద్యుత్‌శాఖ సిబ్బంది సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సభ దృష్టికి తీసుకు రావడంతో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎంపిపి సూచించారు. ఎంపిపి లింగాల నిర్మల మాట్లాడుతూ ఈనెల 21 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో జడ్పీటిసి కనగండ్ల కవిత, ఎఎంసి చైర్మన్ కచ్చు చంద్రకళ, ఎంపిడిఓ దమ్మని రాము, తహశీల్దార్ విజయ ప్రకాష్‌రావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన ఉప సర్పంచ్

బిజెపిలో చేరుతున్న ఉప సర్పంచ్

చిన్నకోడూరు, జూన్ 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని చర్లఅంకి రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ రవీందర్ బుధవారం సిద్దిపేటలోని బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. రవీందర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్ల పర్శరాములు, మాజీ సర్పంచ్ బాలనర్సు యాదవ్, నాయకులు భూమేష్‌గౌడ్, ముచ్చర్ల నాగరాజు, శివరాంగౌడ్, పెండ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాసంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, జూన్ 13, ప్రభాతవార్త : అక్షరాభ్యాసంతోనే చిన్నారుల భవిష్యత్తుకు పునాది ఏర్పడుతుందని అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సోమ వనజ అన్నారు. బుధవారం రామంచ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి రూ. 4 వేల విలువగల పలకలు, బలపాలు, చాక్లెట్స్, పెన్నులు, పెన్సిళ్లు, మిఠాయిలను పంపిణీచేసి మాట్లాడారు. క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో పలు సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందన్నారు. చిన్నారులకు చదువుతోపాటు సంస్కారం, మానవతా విలువలను నేర్పించాలన్నారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాజేశ్వర్‌రెడ్డి, క్లబ్ నాయకులు వైకుంఠం, అత్మరాములు, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లాపరిఫ్, ఉపాధ్యాయులు రాములు, వై.వి.సురేష్‌కుమార్, సునీత, దేవకి, వాణి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామానికి చెందిన పూజారి హరిపురి ప్రవీణ్‌కుమార్ సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేసి చిన్నారులచే అక్షరాభ్యాసం గావించి ఆశీర్వదించారు.

సామూహిక అక్షరాభ్యాసం

కొమురవెల్లి, జూన్ 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని రసూలాబాద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ అధ్వర్యంలో విద్యార్థులకు పలకలు అందజేసి సామూహికంగా అక్షరాభ్యాసం చేయించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యనమల హరీష్, ఉపాధ్యాయులు, గ్రాస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు వేలం పాటల నిర్వహణ

కొండపాక. జూన్ 14, ప్రభాతవార్త : ఎట్టకేలకు ప్రజల నుండి విమర్శలు రావడంతో కుకునూరుపల్లిలోని నాలుగు షటర్లను, ప్రభుత్వ ఫంక్షన్ హాల్, తైబజార్‌కు వేలంపాటను అధికారుల ఒత్తిడితో బుధవారం నిర్వహించారు. జిల్లాఅధికారుల ఆదేశాలతో 2023-24కుగాను వేలంపాటలు నిర్వహించారు. తైబజారుకు రూ॥ 3 లక్షల 12 వేలకు మల్లం ఐలయ్య దక్కించుకున్నారు, అదేవిధంగా ప్రభుత్వ పంక్షన్‌హాల్‌కు రూ॥ 4 లక్షల 61 వేలకు మల్లం ఐలయ్యనే దక్కించుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం కింద ఉన్న నాలుగు షటర్లకుగాను నాలుగు విధాలుగా వేలం పాటలను నిర్వహించారు. అందులో రూ॥ 9 వేలనుండి రూ॥ 11.400 వేలకు పలువురు దక్కించుకున్నారు. దీంతో గ్రామ పంచాయతీకి అదనపు అదాయం వచ్చే మార్గం సుగమమైందని పలువురు గ్రామస్తులు తెలిపారు.

కుకునూరు పల్లిలో వేలం పాటలు వేసిన నాలుగు షటర్లు

సామాజిక ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం : ఎమ్మెల్యే

హుస్నాబాద్, జూన్ 14, ప్రభాతవార్త

కార్పొరేట్ వైద్యానికి ధీటుగా హుస్నాబాద్ పట్టణంలోని సామాజిక ఆసుపత్రిలోనూ అన్నివర్గాల ప్రజలకు వైద్య సేవలందిస్తుందని ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ ఆసుపత్రిలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్‌లోని ప్రాథమిక ఆసుపత్రి 30 పడకల స్థాయి నుండి ప్రస్తుతం సామాజిక ఆసుపత్రిగా ఎదిగి వైద్యసేవలందిస్తోందని చెప్పారు. అంతేకాకుండా మూత్రపిండాలకు సంబంధించిన డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక మాతాశిశు సంరక్షణకు పెద్ద పీట వేసిందని తెలిపారు. అందులో భాగంగానే ఇప్పటికే కెసిఆర్ కిట్‌లను పంపిణీ చేయగా నేడు న్యూట్రిషన్ కిట్లను అందజేసినట్లు వివరించారు. న్యూట్రిషన్ కిట్లలో ప్రొటీన్లు, మినరల్స్, విటమిన్లను పోషకాహారాలుగా అందించి రక్తహీనత తగ్గించడం, హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచడం ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే పట్టణంలో బస్తీ దవాఖానాను ఏర్పాటుచేసి రూ. 12 లక్షలు కేటాయించడం జరిగందని చెప్పారు. దీంతోపాటు మీర్జాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవన నిర్మాణానికిగాను రూ. 2 కోట్లు వెచ్చిస్తోందని

న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

చెప్పారు. అలాగే మరో 35 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేస్తూ డయాలసిస్ కేంద్రంతో పాటు మోకాలి శస్త్రచికిత్స కేంద్రం దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. గతంలో హుస్నాబాద్ ఆసుపత్రిలో 54 పరీక్షలు చేసే సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 134 పరీక్షలను నిర్వహించేలా స్థాయిని పెంచడం జరిగిందని సతీష్‌కుమార్ చెప్పారు. అనంతరం ఆసుపత్రిలో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ అర్బన్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ మారెపల్లి సుధీర్‌కుమార్, సిద్దిపేట జిల్లా వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్న, మండల పరిషత్ అధ్యక్షురాలు లకావత్ మానస సుభాష్, అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిభీలూనాయక్, హుస్నాబాద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి, అసిస్టెంట్ డిఎంహెచ్‌వో కస్తూరి సౌమ్య, కౌన్సిలర్లు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

లోన్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

బిసి సంక్షేమ సంఘం మెదక్ నియోజకవర్గ కన్వీనర్ సిద్దరాములు

రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 14 ప్రభాతవార్త : ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బీసీ కులవృత్తుల వారికి ఇచ్చే రుణాల దరఖాస్తు తేదీని పొడగించాలని రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెం దిన బీసీ సంక్షేమ సంఘం మెదక్‌నియోజకవర్గ కన్వీనర్ మామిడి సిద్దరాములు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తులవారికి లక్ష రూపాయల సహాయం బీసీ కార్పొరేషన్ సంస్థ నుండి అందజేయడం జరుగుతుందని నోటిఫికేషన్ వారం రోజుల క్రితం విడుదల చేశారన్నారు. అయితే వారంరోజుల నుండి బీసీ లబ్దిదారులు తహసీల్దార్ ఆఫీస్, మీసేవా కార్యాలయం చుట్టూ ఆదాయ, స్థానిక దృవపత్రాల కోసం తిరుగుతున్నారు. అయినప్పటికీ సంబంధిత దృవపత్రాలు ఇవ్వడంలో ఆల స్యం చేస్తున్నారన్నారు. మండలంలో,జిల్లాలో వేలమంది లబ్దిదారులు ఆఫీస్ చుట్టూ తిరిగినా ప్రభుత్వంగానీ, అధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆలస్యం ఎందుకు అవుతుందని అధి కారులను ప్రశ్నిస్తే సర్వర్ పనిచేయడం లేదని సమాధానం చెపుతున్నారని అన్నారు. ప్రభుత్వమేమో రూ. లక్ష సహాయం కోసం చేసుకునే దరఖాస్తును ఆన్‌లైన్‌లో ఈనెల 20వ తేదీలోగా చేసుకోవాలని గడువు విధించారు. నోటిఫికేషన్ విడుదల అయినప్పటినుండి ఆఫీసుల చుట్టూ తిరిగినా వారం రోజుల నుండి సర్వర్ పనిచేస్తలేదని చెపుతున్నారన్నారు. ఇలా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్యాలయాల్లో నెలకొన్న సర్వర్ సమస్యలను పరిష్కరించడంతో పాటు దరఖాస్తు తేదీని మరింత పొడగించాలని ఆయన కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రూ.150 కోట్లతో నూట్రిషన్ కిట్‌ల పంపిణీ

-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూన్ 14 (ప్రభాతవార్త):

ప్రజా ఆరోగ్యానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసి అధిక నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహతి ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వారోత్సవాలలో భాగంగా ప్రజారోగ్యదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అతి కీలకమైన శాఖగా వైద్య శాఖను ప్రభుత్వం భావిస్తుందని, ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఈ శాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. రూ.250 కోట్లతో గర్భిణీలకు నూట్రిషన్ కిట్‌ల పంపిణీ చేపట్టగా దీంతో శిశువులు సంపూర్ణ ఆరోగ్యంతో జన్మిస్తారన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటుతోపాటు కార్పొరేట్‌స్థాయిలో ఆసుపత్రుల నిర్మాణం చేపడుతూ అన్ని రకాల వైద్య వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవించేలా చర్యలు తీసుకున్న ఘనత ప్రభుత్వానికే

ఎన్‌సిడి కిట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గడా అధికారి ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర రైతు సమన్వయ సమితి సభ్యుడు దేవి రవీందర్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఎంపిపి అమరావతి, వైస్ ఎంపిపి బెల్దె కృష్ణాగౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రజిని, డాక్టర్ మెరుగు శ్రీనివాస్, డాక్టర్ దీప, డాక్టర్ రాహుల్, డాక్టర్ దీప్తి, డాక్టర్ హరిత, డాక్టర్ బల్‌బీర్‌సింగ్, డాక్టర్ రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్‌అండ్‌బి ఈఎన్‌సి రవీంద్ర

దేవాలయ పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

-ఆర్ అండ్ బి ఈఎన్‌సి రవీంద్ర

మర్కుక్, జూన్ 14 (ప్రభాతవార్త): వర్ధరాజ్‌పూర్‌లోని వర్ధరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని ఆర్ అండ్ బి ఈఎన్‌సి రవీంద్ర అదేశించారు. రూ.10 కోట్లతో వర్ధరాజస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు జరుగుతుండగా బుధవారం ఈఎన్‌సి రవీంద్ర అకస్మికంగా సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునర్నిర్మాణ పనులను రెండు నెలల్లోగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆయన సూచించారు. నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరి పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించినా ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఆయనతో పాటు స్థానిక సర్పంచ్ ప్రవీణ్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ నాయక్, ఈఈ బాలప్రసాద్, ఏఎ శ్రీనివాస్, కాంట్రాక్టర్ దాస్ రవీంద్ర తదితరులు ఉన్నారు.

నేడు ఐటి టవర్ ప్రారంభోత్సవం

కొండపాక, జూన్ 14, ప్రభాతవార్త : దుద్దెడ పరిధిలోని నాగులబండ వద్ద నిర్మించిన ఐటిటవర్ ప్రారంభోత్సవం గరువారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఐటి శాఖ మంత్రి కెటిఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు హాజరువుతున్నారి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు.

కళాకారులకు ఆర్థిక సాయం

గజ్వేల్, జూన్ 14 (ప్రభాతవార్త): పట్టణంలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించిన ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కళాకారుల బృందం పాల్గొనగా ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి కళాకారులకు రూ.10 వేల సహాయం అందించారు. ఈనెల 2 నుండి ప్రారంభమైన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో పాల్గొంటూ ఆటపాటలతో అలరిస్తున్న కళాకారులకు తనకు తోచిన విధంగా సహాయం అందించినట్లు పేర్కొన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే విధంగా గ్రామాల్లో కళాకారులు చేపడుతున్న ప్రదర్శనలతో ప్రజలు ఎంతో ఆకర్షితులవుతున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అమరావతి, వైస్ ఎంపిపి బెల్దె కృష్ణారెడ్డి, ఎంపిటిసి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులుగా ఉపాధ్యాయులు

జగదేవ్‌పూర్, జూన్ 14 (ప్రభాతవార్త): ఉపాధ్యాయులే మధ్యాహ్న భోజన కార్మికులుగా మారి పాఠశాలలో వంటలు చేసిన సంఘటన జగదేవ్‌పూర్ మండలం మునిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... పాఠశాలలు ప్రారంభమై మూడు రోజులు గడుస్తున్నప్పటికీ మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాలకు రాకపోవడంతో బుధవారం ఉపాధ్యాయులే మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వంటలు చేసిన మధ్యాహ్న భోజన కార్మికులకు సరిగ్గా బిల్లులు రాకపోవడంతో అప్పులు తీసుకువచ్చి వంటలు చేసి విద్యార్థులకు అందించామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థిక ఇబ్బందుల వల్ల పాఠశాలకు వచ్చి వంటలు చేసి నష్టపోవడం ఏమిటని, ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన బిల్లులను నెలనెలా చెల్లించి పాఠశాలలను కాపాడాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

మునిగడప పాఠశాలలో వంట చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ తరహా వైద్యం : ఎమ్మెల్యే

నర్సాపూర్, జూన్ 14, ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యం లభిస్తుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయికృష్ణా గార్డెన్‌లో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగం గా వైద్య ఆరోగ్య దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వాల పాలనలో సరైన వైద్యం అందక ప్రజలు ఎన్నో ఇబ్బందులుపడ్డారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక సిఎం కెసిఆర్ అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక పద్దతుల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రుల్లో ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు.దీనికితోడు కెసిఆర్ కిట్టు ద్వారా ఆడపిల్ల పుడితే రూ. 13 వేలు, మగపిల్లవాడు అయితే రూ. 12వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించి ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందజేస్తున్నట్లు చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

అనంతరం వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ప్రశంసా పత్రాలను, మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ విజయనిర్మల, నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీర్జాబేగ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, శివ్వంపేట ఎంపిపి హరికృష్ణ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోగ చంద్రశేఖర్, శివ్వంపేట మండల అధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు పంబల్ల బిక్షపతి, కుమ్మరి నాగేశ్, ఆంజనేయులుగౌడ్, దావూద్, పిహెచ్‌సి డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతుకు చెక్కును అందిస్తున్న పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం

రైతులు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదె చంద్రం

రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 14, ప్రభాతవార్త : రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులు సంఘం ద్వారా ఇచ్చే వివిధ రకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సంఘం చైర్మెన్ బాదె చంద్రం సూచించారు. బుధవారం సహకార సంఘం కార్యాలయంలో జడ్‌చెరువు తండాకు చెందిన రమావత్ చీలిబాయ్ అనే మహిళా రైతుకు పౌల్ట్రీ లోన్ కింద రూ.13 లక్షల 50వేలరూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట సంఘం పక్షాన దీర్ఘకాలిక రుణాల కింద పౌల్ట్రీ, గొర్రెల, బర్రెల మరియు ట్రాక్టర్ లోన్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే డీసీసీబీ బ్యాంకు ద్వారా కారు లోన్, హౌసింగ్ లోన్ మరియు ఎడ్యుకేషన్ లోన్‌లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు రుణాలు పొందే రైతు 2 ఎకరాల పట్టాభూమి ఖచ్చితంగా కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పిట్ల శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌మెన్‌ను దూషించినవారిని అరెస్టు చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, జూన్14 ప్రభాతవార్త: నిజాంపేట సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ లైన్‌మెన్ రాజును కులం పేరుతో దూషించిన నిందితుడు ఆపరేటర్ కుమారస్వామిని అరెస్టుచేయాలని జిల్లా ఎస్పీకి డీబీఎఫ్ విన్నవించింది. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా అధ్యక్షులు దుబాషి సంజీవ్, బాధితుడు రాజులు బుధవారం ఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఆపరేటర్ కుమారస్వామి శివ్వాయిపల్లికి విద్యుత్ స్తంబాలు పంపడంలో వివాదాన్ని సృష్టించి అకారణంగా ఆపరేటర్ రాజును కులం పేరుతో దూషించి, వారి యూనియన్ సంఘం నాయకులతో బెదిరింపులకు గురిచేశాడన్నారు. నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైనందున నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. నిందితులను సకాలంలో అరెస్టు చేయకపోవడంతో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు.

బిజెపి నేత ప్లెక్సీని చించేసినవారిని శిక్షించాలి

ప్లెక్సీని చింపిన దోషులను కఠినంగా శిక్షించాలంటూ ఫిర్యాదు

హుస్నాబాద్, జూన్ 14, ప్రభాతవార్త : కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ రాక సందర్భంగా ఏర్పాటు చేసిన నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి ప్లెక్సీని చించేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆ పార్టీ నాయకులు బత్తుల శంకర్‌బాబు, కోమటి సత్యనారాయణ, దొడ్డి శ్రీనివాస్, జనగామ వేణుగోపాల్‌రావు తదితరులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లెక్సీని ధ్వంసం చేసింది బిఆర్ఎస్ నేతలే అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం

చిన్నశంకరంపేట, జూన్ 14, ప్రభాతవార్త:

వైద్యారోగ్య దినోత్సవంలో పాల్గొన్న వైద్యాదికారి సాయిసింధు

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చిన్నశంకరంపేటలోని పీహెచ్‌సీలో బుధవారం మండల వైద్యాధికారి సాయి సింధు ఆద్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం రోగులకు కిట్లను అందించారు.కార్యక్రమంలో వైద్యుడు ఉదయ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తెలు, మెట్టెల అందజేత

మర్కుక్, జూన్ 14 (ప్రభాతవార్త): మండల పరిధిలోని భవానందపూర్ గ్రామానికి చెందిన నరిగె ఎల్లవ్వ, నర్సింలు దంపతుల కూతురు అఖిల వివాహానికి బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు, సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్ బుధవారం పుస్తెలు, మెట్టెలు అందజేయగా సర్పంచ్ నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ రూ.10వేల చొప్పున, ఉపసర్పంచ్ మహేష్, బిఆర

వార్డు కార్యాలయాన్ని ప్రారంభించిన కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

వార్డు కార్యాలయాన్ని ప్రారంభించిన కార్పోరేటర్

రామచంద్రాపురం, జూన్ 14, ప్రభాతవార్త: మండలంలోని భారతీ నగర్ (111) డివిజన్‌లో బుధవారం నూతన వార్డు కార్యాలయాన్ని, శారద మహిళా మండలిని స్థానిక కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు వార్డు కార్యాలయాన్ని ప్రజలు, మహిళా మండలిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

మనూర్, జూన్ 14, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని బాదల్‌గావ్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల దుఖాకాలను జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మనూర్‌లోని సాంబశివ ఫర్టిలైజర్స్, వెంకటేశ్వర ట్రేడర్స్, బదాల్‌గావ్‌లోని శ్రీ సిద్దేశ్వర దుకాణాలను పరిశీలించి దుకాణాల్లోని రికార్డులను పరిశీలించి దుకాణం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అంబిక సోని, రాములు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

దర్గాను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దృశ్యం

మనూర్, జూన్ 14, ప్రభాతవార్త: మండలంలోని దవ్వుర్ గ్రామంలోని యాదుల్లా హుస్సేన్ దర్గాను బుధవారం నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. దర్గాకు చేరుకున్న ఎమ్మెల్యేను దర్గ నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించగా దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా ప్రహరి గోడ నిర్మాణానికి 3 లక్షలు, దర్గా ఆవరణలో బోర్ డ్రిల్లింగ్‌కు 2 లక్షల రూపాయలను ఎమ్మెల్యే మంజూరు చేశారు. దర్గా ఆవరణలోని శివలింగానికి ఎమ్మెల్యే దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కల్మేర్ మండల ఎంపిపి అధ్యక్షులు గుర్రపు సుశీల అంజయ్య, మనూర్ జడ్పీటిసి తనయుడు నాగేందర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి నారాయణఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు జుర్రు నర్సింలు యాదవ్, నాయకులు గుండన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

మనూర్, జూన్ 14, ప్రభాతవార్త: మండలంలోని డవ్వుర్ లొంకలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే హనుమాన్ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కల్మేర్ మండల ఎంపిపి అధ్యక్షులు గుర్రపు సుశీల అంజయ్య, మనూర్ జడ్పీటిసి తనయుడు నాగేందర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి నారాయణఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు జుర్రు నర్సింలు యాదవ్, నాయకులు గుండన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిటి రోడ్డుకై పాదయాత్ర

తలకొండపల్లి జూన్14,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల కేంద్రంలోని వెంకటపూర్ తండా క్రాస్ రోడ్డులో మండల కేంద్రంలోని వెంకటపూర్ తండా క్రాస్ రోడ్డులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి నిర్మిస్తున్నటువంటి ముఖద్వారం నుంచి పడకల్ గ్రామపం చాయతీ వరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ....నూతనంగా రోడ్డు వేయడానికి నిధులు మంజూరైనా అధికార పార్టీ ఎమ్మెల్యే పలుమార్లు పూజ కార్యక్ర మాలు నిర్వహించి గాలికి వదలేయడం వల్లన ప్రజలు తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేయడం జరిగిందని మద్దతుగా పడకల్ ఎంపిటిసి రమేష్, బిఎస్పీ నాయకులు బండగళ్ల చందు మద్దతు తెలిపా రు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సన్నబువ్వ తినుండ్రి...సక్కగా సదువుండ్రి

-సామూహిక అక్షరాభ్యాసంలో సర్పంచ్ వెంకట్ రెడ్డి

నందిగామ జూన్ 14,ప్రభాతవార్త :

సన్నబువ్వతిని...సక్కగా సదువాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి చిన్నారి బాలబాలికలకు సూచనలిచ్చారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థులకు పలక బలపం ఇచ్చి సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కోనసాగుతున్న మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రత్నయ్య గౌడ్, హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎ.విధీనిష్, విద్యాకమిటీ చైర్మన్లు కోర్న నర్సింలు, జాంగారి రాములు ,డైరెక్టర్ రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

తెలుగులో వాయిస్ పేమెంట్ నోటిఫికేషన్లు

తనస్మార్ట్ స్పీకర్లలోవాయిస్ పేమెంట్ నోటిషికేషన్లను తెలుగులో వినగలిగే ఫిచర్‌ను ఫోన్‌పే ప్రకటించింది. ప్రాంతీయ భాషలలో నోటిఫికే షన్లను అందించడంద్వారా ఇకపై వ్యాపారులు తమ కష్టమర్ల పేమెంట్లను తమకు కావాల్సిన భాషలలోనే వినిపిస్తాయని తక్షణమే నిర్ధారించుకోవచ్చు.

కొనసాగుతున్న రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

ఘనంగా వైద్యారోగ్య దినోత్సవం.. ఉత్తమ సేవలు అందించిన మహిళలకు ఎమ్మెల్యే సన్మానం

వైద్యారోగ్య దినోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం జహీరాబాద్ పట్టణ శివారులోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు 33 జిల్లాల్లో అసుపత్రులను, ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో బిడ్డకు జన్మనిస్తే 13వేల రూపాయలను, కేసిఆర్ కిట్‌ను అందించి ఇంటి వరకు వాహనంలో తరలిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. జన్మించిన చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు న్యూట్రీషన్ కిట్లను బుధవారం నుంచి అమలు చేస్తున్నామన్నారు. జహీరాబాద్ ఆసుపత్రిలో మాతా శిశు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. కిడ్నీ రోగులకు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో వ్యాధి గ్రస్తులు ప్రయోజనం అందుకుంటున్నారన్నారు. న్యాల్‌కల్ మండలంలోని మిర్జాపూర్(బి), కోహీర్‌లోని పిహెచ్‌సిలను కమ్యూనిటీ ఆసుపత్రులుగా విస్తరించినట్లు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరి కండ్లు ఆరోగ్యంగా ఉండేందుకు రెండు పర్యాయాలు కంటి వెలుగు శిబిరాలను ప్రతి గ్రామం, వార్డులలో నిర్వహించి ఉచితంగా పరీక్షలు, చికిత్సలు, కండ్ల అద్దాలను అందచేసిన ఘనట తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కరనా సమయంలో ప్రజలకు సేవలందించిన వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా కొనియాడారు. రోగులకు ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లు, సిబ్బందికి ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి మమోంటోలను అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి జయదేవ్, డాక్టర్ కె సంగారెడ్డి, ఆర్‌డిఓ కే వెంకారెడ్డి, ఆత్మ కమటి చైర్మన్ పంటారెడ్డి, సొసైటీ చైర్మన్ మచ్చేందర్, న్యాల్‌కల్ మండల ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ శంకర్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శేషురావు, మండల ప్రత్యేక అదికారి వసంతకుమారి, వైద్యులు డాక్టర్ సీతీఆరామరాజు, డాక్టన్ నృపెన్ చక్రవర్తి, డాక్టర్ శ్వేతప్రియ, నరసింహస్వామి, ఎంపిడిఓలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్వేత ప్రియను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

డాక్టర్ స్వేత ప్రియను సన్మానించిన ఎమ్మెల్యే

న్యాల్‌కల్, జూన్ 14, ప్రభాతవార్త: తెలంగాణ అవంతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణ పరిధిలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య రంగంలో ఉత్తమ సేవలు అందించిన మహిళా మణులకు సన్మాన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన న్యాల్‌కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులుగా రోగులకు సేవలందిస్తున్న డాక్టర్ శ్వేతప్రియను ఎమ్మెల్యే మాణిక్‌రావు శాలువాతో సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందచేశారు. గర్భిణీ స్త్రీలకు కేసిఆర్ న్యూట్రేషన్ కిట్లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ ఆసుపత్రి బాధ్యులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌కు గోదావరి అంజిరెడ్డి కృతజ్ఞతలు

బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న గోదావరి అంజిరెడ్డి

రామచంద్రాపురం, జూన్ 14, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి సంజయ్‌ను బుధవారం గోదావిరి అంజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకుని పూల బొకేను అందించి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి అంజిరెడ్డిని మంగళవారం పార్టీ అద్యక్షులు బండి సంజయ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. తనకు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేకూర్చుతానని, పటాన్‌చెరు శాసన సభపై పార్టీ జండా ఎగిరేలా కృషి చేస్తామని గోదావరి అంజిరెడ్డి బండి సంజయ్‌కు హామి చేసినట్లు తెలిసింది.

68 సార్లు రక్తదానం చేసిన వ్యక్తికి సన్మానం

గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న అమర్‌నాథ్‌రావు

ములుగు, జూన్ 14 (ప్రభాతవార్త): ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని హైద్రాబాద్ రాజ్‌భవన్ సంస్కృతి హాల్‌లో తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవా రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 68 సార్లు రక్తదానం చేసి ఎం తోమంది ప్రాణాలను కాపాడిన ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యుడు ఎర్రవెల్లి అమర్‌నాథ్‌రావుకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ చేతులమీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఎన్నో సేవా కార్యక్ర మాల్లో ముందుంటూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్న అమర్‌నాథ్‌రావును గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అమర్‌నా థ్‌రావు మాట్లాడుతూ ఎంతో మంది ఆసుపత్రులలో వైద్యం చేయించుకుంటూ సరైన సమయంలో రక్తం దొరకకపోవడంతో ప్రాణాలు కోల్పోతున్నారని, మానవత దృక్పథంతో ఆలోచించి ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు.

భగన్నామ స్మరణతోనే సకల శుభాలు

శతకోటి జపయజ్ఞంలో పాల్గొన్న భక్తులు

వర్గల్, జూన్ 14 (ప్రభాతవార్త): భగవన్నామ స్మరణతోనే సకల శుభాలు కలుగుతాయని వేణుగోపాలస్వామి ఆలయ వేద పండితులు వేదాంత మురళీధరాచార్యులు పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రమైన వర్గల్‌లోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో శతకోటి హరే రామ హరే రామ రామ రామ హరేహరే, హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణకృష్ణ హరే హరే శతకోటి జపయజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్గల్ గ్రామ భక్తబృందంతో పాటు వివిధ గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనడం జరిగింది. హరే రామ హరే కృష్ణ నామ స్మరణతో గ్రామ మారుమ్రోగింది.

పాఠశాల విద్యార్థులకు అక్షర దీవెన

కొత్తూర్, జూన్ 14, ప్రభాతవార్త :

బడిబాట కార్యక్రమంను పురస్కరించుకుని బుధవారం కొత్తూర్ మండలం లోని కొడిచెర్లతండా, ఖాజీగూడ, కొడిచెర్లలోని ప్రాథమిక పాఠశాలలు చిన్నారి విద్యార్థులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో సామూహిక అక్షరభ్యాసం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తూర్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి పాల్గొని పెంజర్ల జీహెచ్ఎం జగదీశ్‌రెడ్డి, కొడి చెర్లతాండ సర్పంచ్ సంతోష్ నాయక్‌లతో కలిసి పిల్లలచేత అక్షరాలు దిద్దించా రు. అనంతరం రవీంద ర్‌రెడ్డి మాట్లాడుతూ అక్షరాభ్యాసం వల్ల పిల్లలు జ్ఞానతత్వంలో విద్యావంతులై, సంస్కారవంతులై దీప్యమానమైన కీర్తి ప్రతిష్టలు గడించా లని కోరుకున్నారు. ఆ ఈశ్వరుని, సరస్వతిమాత ఆశీస్సులు పిల్లలకు విద్యా జ్ఞానం కలగాలని వేడుకున్నారు. నరేందర్, మల్లారెడ్డి, జనార్దన్, సురేష్, రఘు, పెంజర్ల హెచ్ఎం జగదీశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, కరుణ, ఉపాధ్యాయులు కృష్ణ, శ్రీలత, య శోద, వాసవి, ఎస్ఎంసీ చైర్మెన్ సూర్య, వార్డు సభ్యులు బిచ్యానాయక్, దాస్, తావుర్యా ఉన్నారు.

బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్టు

పోలీసుల అదుపులో భూ కబ్జా బెదిరింపులకు పల్పడుతున్న వ్యక్తి దృశ్యం

జహీరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త: పట్టణ శివారులోని బీదర్ వైపు వెళ్లే రోడ్డు పక్కన రైల్వే గేటు సమీపంలో సర్వే నంబర్ 310/ఎ నందు గల 25 ఎకరాల భూమికి సంబంధించి భూ యజమానులైన జైపాల్ ఫ్రాన్సిస్ క్రిష్టియన్, అతన కుటుంబ సభ్యులను చంపే స్తామని బెదిరించిన పట్టణంలోని మోమిన్ మహెల్లాకు చెందిన సయ్యద్ అబిద్ హుస్సేన్ అలియాస్ అలి బాయిని జహీరాబాద్ ఎస్ఐ శ్రీకాంత్ అదుపులోకి తీసుకుని బుధవారం రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించి ఎస్ః శ్రీకాంత్ కథనం ప్రకారం...కోర్టులో విచారణలో ఉన్న భూమి విషయమై ఉదయం 11.30 గంటల ప్రాంతంలో 2022 సంవత్సరం జూన్ 25న జైపాల్ ఫ్రాన్సిస్ క్రిష్టియన్, భూమిని అగ్రిమెంట్ చేసుకున్న వాజిద్ హక్కాని, అతిక్ హక్కానిలు సదరు భూమికి ఫెన్సింగ్ వేయుచుండగా సయ్యద్ బిద్ హుస్సేన్, హుస్సేన్ తన సోదరులైన పప్పు, మంజూర్ హుస్సేన్, అనుచరులు మున్నాన్, మోసిన్‌లు సదరు భూమిలోకి అక్రమంగా చేరుకుని సదరు భూమి తమకు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించారన్నారు. నాడు బాధితులు ఫిర్యాదు మేరకు టౌన్ పోలీసు ఠాణాలో కేసు నమోదు నమోదు అయింది. బెదిరించిన కేసులో ప్రధాన నిందితుడైన సయ్యద్ అబిద్ హుస్సేన్‌ను బుధవారం అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించామన్నారు. బెదిరించిన కేసులో తప్పించుకు తిరుగుతున్న మిగతా నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ముందు హాజ రుపరుస్తామని ఎస్ శ్రీకాంత్ వివరించారు.

గర్భిణులకు న్యూట్రీషన్ కిట్ల పంపిణీ

గర్భిణులకు న్యూట్రీషన్ కిట్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కేసిఆర్ న్యూట్రీషన్ కిట్‌లను బుధవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గర్భిణీ స్త్రీలకు పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవంలో కిట్లను అందచేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అదికాఇ జయదేవ్, డిసిహెచ్ డాక్టర్ కే సంగారెడ్డి, ఆర్‌డిఓ కె వెంకట్‌రెడ్డి, ఆడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌లో డాక్టర్ శంకర్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాళ్ళపల్లిలో నూతన వధువుకు పుస్తెమెట్టెల వితరణ

పుస్తెమెట్టెలు అందజేస్తున్న దృశ్యం

దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 14, ప్రభాతవార్త : అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన పేద వధువరులు మౌనికస్వామిలకు నిజాంపేట జడ్పిటిసి సహకారంతో పుస్తెమట్టెలు అందించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడొల్ల దేవరాజు, నారలపూర్ తిరుపతి, నార్లపూర్ ఉప సర్పంచ్ సంజీవ్, పోతారెడ్డిపేట రైతు సమితి సభ్యులు వెల్పుల నర్సింలు, నాయకులు వేల్పుల సతీష్‌లు నూతన వధువరులను ఆశీర్వదించారు.

పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

పలుగుగడ్డలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

జగదేవ్‌పూర్, జూన్ 14 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామంలో బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల పెద్దలు మాట్లాడుతూ ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లి ఆల యం త్వరలో నిర్మిస్తామని, పెద్దమ్మతల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఉండాలని కోరు కున్నట్లు తెలిపారు. ముదిరాజ్ పెద్దలు నర్ర ఇస్తారి, రాంచంద్రం, సర్పంచ్ రాజేశ్వరిరవి, నర్సింలు, ఎల్లేశ్, బిక్షపతి, పోచయ్య, కనక య్య, వెంకటేష్ పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

దుబ్బాక , జూన్ 14, ప్రభాతవార్త: బైక్ అదుపు తప్పి వ్యక్తి మృత్తి చెందిన సంఘటన మండలంలోని చీకోడ్ పెట్రోల్ పంపు వద్ద బుధవారం జరిగింది. దుబ్బాక ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజన్న సిరిసిల్లా జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన ఎండి ఇర్ఫాన్ (30) దుబ్బాక లోని తన బందువులను కలిసేందుకు వెళ్లడు. చీకోడ్ గ్రామంలోని పెట్రోల్ పంపు వద్దకు రాగానే బైక్ అదుపు తప్పి రోడుపై పడడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తల్లి ఏదుల్‌బీ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు పలు కార్యక్రమాలకు వెళ్లతున్న క్రమంలో తన వాహనాన్ని నిలుపుకుని రోడ్డుపై పడి ఉన్న మృత దేహన్ని గమనించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరాలు తెలిపాడు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

-జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల హెచ్చరిక

నాగల్‌గిద్ద, జూన్ 14, ప్రభాతవార్త: రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులను అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా టాస్క్ ఫోర్స్ ఏడిఏ అంభిక సోని హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణంలోని రికార్డులను పరిశీలించి దుకాణం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని రైతుల నుంచి డబ్బులను దండుకోవద్దని, నకిలీ విత్తనాలు అమ్వి రైతులను మోసం చేయవద్దని సూచించారు. దుకాణం నిర్వాహకులు తమ దుకాణాల్లో స్టాకు, ధరల వివరాలు బోర్డుపై విధిగా రాసి ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశం, ఎస్ఐ దశరథ్, డీలర్లు రమేష్, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేసిన సర్పంచ్

పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నాగల్‌గిద్ద, జూన్ 14, ప్రభాతవార్త: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు అందుకుంటున్న రోగులకు సర్పంచ్ సంజీవరెడ్డి పండ్లను పంపిణి చేశారు. కార్యక్ర మంలో ఆసుపత్రి సూపర్‌వైజర్ గురుస్వామి తదితరులు ఉన్నారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామ్‌చందర్ రాజనర్సింహా

జహీరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామ్‌చందర్ రాజనర్సింహాను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధినేత బండి సంజయ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామ్‌చందర్ రాజనర్సింహా మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించిన బండి సంజయ్‌కు అందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి జయశ్రీ, జిల్లా సహాయ ఇంచార్జి అట్లూరి రామకృష్ణ, జిలాలన ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, జిల్లా అధికార ప్రతినిధి చింతల్‌ఘట్ సుధీర్‌కుమార్, అసెంబ్లి కన్వీనర్ కె జనార్ధన్‌రెడ్డి తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న శాసన సభ ఎన్నిల్లో జహీరాబాద్ నియోజకవర్గంపై బిజెపి జండా రెపరెపలాడేలా నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ పని చేస్తామన్నార. పార్టీ సిద్దాంతాలకు, క్రమ శిక్షణకు లోబడి పార్టీ పటిష్టానికి పని చేస్తామన్నారు.

మానవత్వం చాటుకున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్

రోడ్డు ప్రమాదంలో గాయాలైన వారిని ఆసుపక్రి తరిలింపు

రోడ్డు ప్రమాదం వివరాలు అడిగి తెలుకొని తన కాన్వాయ్ వాహనంలో పంపాలని చెబుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి

నర్సాపూర్, జూన్ 14.ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను తన కాన్వాయ్‌లో అత్యవసర చకిత్స కోసం ఆసుపత్రికి తరిలించి తన మానవత్వాన్ని చాటుకున్న రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి మానవత్వానికి మారు పేరని పలువురు అన్నారు. ఆపదలో నున్న వారిని ఆదుకునే మనస్తత్వంగల వ్యక్తి అన్నారు. ఈమేరకు బుదవారం నర్సాపూర్ హైద్రాబాద్ జాతీయ రహదారిలో అడవిలో కారు, మట్టి టిప్పర్ ఢీ కొన్న సంఘటన జరుగగా అటుగా వెల్తున్న రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన